క్లుప్తంగా

సేవలు అభినందనీయం



ప్రచార జాతాను ప్రారంభిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరిటౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విద్యా కార్యక్రమాలను యూటీఎఫ్ సమాజానికి వివరించే ప్రయత్నం చేయడం అభినందనీయమని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్‌రోల్‌మెంట్ ప్రచార జాతా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ, ఏడీఎస్ ప్రశాంత్ రెడ్డి, టీజేఏసీ నాయకులు ఉపేందర్ రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్, జిల్లా నాయకులు యాదయ్య, సైదులు, వనిత పాల్గొన్నారు.

అమలుకు నోచుకోని పథకాలు

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తుల స్వీకరణ తప్ప అమలుకు నోచుకోవడం లేదని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ఆరోపించారు. జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారులకు నిధులు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రచారం చేసి వాయిదా వేసిందన్నారు. కాలయాపన చేయకుండా అర్హులైన లబ్ధిదారులందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, మెట్టు శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, ఎండీ సలీం, జిల్లా కమిటీ సభ్యులు శానగొండ రాము, సుందరయ్య, వెంకటేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న బొలగాని జయరాములు

ఆత్మకూరు(ఎం): మహిళలు ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు కోరారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో డాక్టర్ అతికం పాండరి దంపతుల స్మారకార్థం వారి కుమారుడు ఎన్నారై అతికం గిరి ఆర్థిక సహకారంతో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గౌడ మహిళల ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతినిధులు నాతి శ్రీనివాస్ నాతి గణేషలను సన్మానించారు. గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నాతి రాజు, ప్రధాన కార్యదర్శి వెంకన్న పాల్గొన్నారు.

వార్డుల డీలిమిటేషన్‌పై నేడు డ్రాఫ్ట్ నోటిఫికేషన్

ఆలేరు: ఆలేరు మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజనకు డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను బుధవారం విడుదల చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులు ఉండగా, 2వ వార్డు అయిన సాయిగూడెం విడిపోయి, గ్రామపంచాయతీగా ఏర్పడిన నేపథ్యంలో పునర్విభజన చేపట్టనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయాలి

ఆలేరురూరల్: ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజన్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కో కన్వీనర్ రాచకొండ జనార్దన్, చెక్క వెంకటేష్, మొరిగాడి శేఖర్, కెమిడి ఉప్పలయ్య, నంద గంగేష్, బాంబే రవి, సత్యం పాల్గొన్నారు.

రైతు భరోసా నిధులు అందించాలి

భువనగిరిటౌన్ : వర్షాలు పడుతున్నందున రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ జహంగీర్, బూరుగు కృష్ణారెడ్డి, కోట రామచంద్రారెడ్డి, సహాయ కార్యదర్శులు చీరిక అలివేలు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, యాదిరెడ్డి, పోయిన ఆనంద్, కందడి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

ఆలేరు: పట్టణంలోని శ్రీకనకదుర్గా మాత ఆలయ జాతరను పురస్కరించుకొని మంగళవారం ఆలేరు ఆర్యవైశ్య సంఘం తరపున రూ.50516, మన్నెకుల సంఘం స్టేషన్ ఏరియా నుంచి రూ.5116లను ఆయా సంఘాల నాయకులు దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

పనులు సాగవు.. మురుగు తొలగదు!

- ఏడాదిన్నర గడుస్తున్నా పూర్తికాని రోడ్డు వెడల్పు, డ్రెయినేజీ పనులు
- పనుల పెండింగ్‌తో ఇళ్లలోకి మురుగు నీరు



డ్రెయినేజీ నిర్మించకపోవడంతో నిలిచిన మురుగునీరు

ఆలేరు: ఆలేరు పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా పట్టణంలోని రైల్వేగేట్ ఇవతలి వైపు రఘునాథపురం వెళ్లే మార్గంలో పద్మశాలి సంఘం భవనం నుంచి పోచమ్మగుడి వరకు అర కిలోమీటరు మేర రోడ్డు వెడల్పు, మురుగు కాల్వ పనులు ఏడాదిన్నర క్రితం చేపట్టారు. నాటి నుంచి నేటి వరకు పనులు కదలని పరిస్థితి నెలకొంది. రోడ్డు వెడల్పు పనులను రైల్వేగేట్ నుంచి పద్మశాలి సంఘం భవనం వరకు కొన్ని మీటర్లు చేసి కాంట్రాక్టర్ వదిలేశాడు. అక్కడి నుంచి పోచమ్మ గుడి వరకు పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈక్రమంలో డ్రెయినేజీ నిర్మాణ పనులకు అడ్డంకిగా మారింది. పోచమ్మ గుడి ఎగువ భాగం నుంచి వచ్చే మురుగునీరంతా పద్మశాలి భవనం వద్ద ఉన్న జంక్షన్ వద్ద నిలుస్తోంది. ఇక్కడ దాదాపు పది కుటుంబాలు ఉన్నాయి. దీంతో మురుగునీరు ఇళ్ల మధ్యలోకి వస్తోంది. దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్‌ను అడిగితే ఇప్పుడు అప్పుడు అంటూ కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇటీవల ఓ వృద్ధురాలు మృతి చెందగా.. అంత్యక్రియల నిమిత్తం మృతదేహాన్ని తరలించేందుకు దారి లేక కుటుంబసభ్యులు ఇబ్బంది పడ్డారు. చివరికి పద్మశాలి సంఘం భవనం గోడను కూల్చి, దారి చేసుకొని మృతదేహాన్ని తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పనులు పూర్తి చేయాలి



రోడ్డు వెడల్పు, డ్రెయినేజీ పనులు పూర్తి చేయడం లేదు. మురుగునీరు ఇక్కడే నిలుస్తుంది. దుర్వాసన, దోమల బాధ భరించలేకపోతున్నాం. ఇళ్ల మధ్యలోకి మురుగునీరు వస్తుంది. ఇళ్ల నుంచి బయటకు రావడానికి ఇబ్బంది అవుతోంది. అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. అధికారులు పనులు మొదలు పెట్టి సమస్యను పరిష్కరించాలి.

– అనసూయ, వృద్ధురాలు, ఆలేరు

పరిహారం అందాల్సి ఉంది

రైల్వే గేట్ నుంచి పోచమ్మగుడి వరకు అర కిలోమీటరు మేర రోడ్డు వెడల్పు, డ్రెయినేజీ పనులు చేయాలి. ఇతర పనుల కారణంగా ఈ పనుల్లో జాప్యం అవుతోంది. రోడ్డు వెడల్పులో భాగంగా ఏడుగురికి రూ.18లక్షల పరిహారం డబ్బులు అందాల్సి ఉంది. ఈమేరకు ప్రభుత్వానికి ప్రతిపాదన చేశాం.

– కరుణాకర్, ఆర్అండ్‌బీ జేఈ

రోడ్డుపై విద్యుత్ స్తంభం తొలగింపు



విద్యుత్ స్తంభాన్ని రోడ్డు మధ్యలో నుంచి తొలగించి పక్కన ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

అడ్డగూడూరు: అడ్డగూడూరు మండల కేంద్రంలో ఓ వీధిలో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభం తొలగించకుండానే కాంట్రాక్టర్ సీసీరోడ్డు వేశారు. దీంతో ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈమేరకు గత నెల 31 తేదీన సాక్షి దినపత్రికలో నడిరోడ్డుపై విద్యుత్ స్తంభం అనే శీర్షికన కథనం ప్రచురించింది. స్పందించిన మండల విద్యుత్ శాఖ అధికారులు రోడ్డుపై ఉన్న స్తంభాన్ని తొలగించి, రోడ్డు పక్కన మరో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశారు. ఈ మేరకు గ్రామస్తులు సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాలో ఇద్దరికి జరిమానా

ఆలేరు: ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆలేరు సీఐ కొండల్‌రావు మంగళవారం తెలిపారు. సాయిగూడెం వాగు నుంచి అనుమతి లేకుండా ట్రాక్టర్లలో వేర్వేరుగా ఇసుకను తరలిస్తున్న కరుణాకర్, భానుప్రసాద్‌లను పోలీసులు పట్టుకున్నారు. ఆలేరు తహసీల్దార్ ఆంజనేయులు ఎదుట బైండోవర్ చేయగా ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున జరిమానా విధించారని సీఐ తెలిపారు.

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి



మాసాయిపేట గ్రామంలో రైతులకు విత్తనాలు సరఫరా చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ కవిత

యాదగిరిగుట్ట రూరల్: రైతులకు నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి వస్తుందని, ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ కవిత కిరణ, మండల వ్యవసాయాధికారిణి సుధారాణి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట గ్రామంలోని రైతువేదికలో నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు 30 వరి కిట్లు, 15 పెసర కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విరణ్‌కుమార్, ప్రణయ్ రెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాల పంపిణీ

ఆత్మకూరు(ఎం): నాణ్యమైన విత్తనం సాగుతోనే నాణ్యమైన విత్తనాలు లభిస్తాయని తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ రజని అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ పూజ, ఏఈఓలు పాల్గొన్నారు.

విత్తనోత్పత్తి కేంద్రంగా తయారుకావాలి

మోత్కూరు : కల్తీ విత్తనాల నియంత్రణ నేపథ్యంలో ప్రతి రైతు విత్తనోత్పత్తి కేంద్రంగా తయారు కావాలని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామ క్లస్టర్ రైతు వేదికలో 39 మంది రైతులకు విత్తన సంచులు పంపిణీ చేశారు. రాజేందర్‌నగర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ మధుబాబు, ఆలేరు ఏడీఏ పద్మావతి, మండల వ్యవసాయ అధికారి వర్ధమాన్ కీర్తి, క్లస్టర్ ఉద్యాన అధికారి కవిత పాల్గొన్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ

అడ్డగూడూరు: అడ్డగూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో అడ్డగూడూరు, చౌల్లరామారం, గట్టు సింగారం క్లస్టర్లలోని 11 గ్రామాల రైతులకు మంగళవారం మండల వ్యవసాయ అధికారి పాండురంగాచారి ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనాలపై అవగాహన కల్పించారు. ఏరువాక కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కుమార్ సాగు విధానంపై పలు సూచనలు చేశారు. 22 మంది రైతులకు విత్తన కిట్లు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ డైరెక్టర్ చిత్తలూరి సోమన్న, ఏఈఓ దయాకర్, నవనీత, అక్షర పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను అరికట్టాలని మంగళవారం యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళ్లెపు అడవయ్య, బేజాడి కుమార్, పిన్నపురెడ్డి, రాఘవరెడ్డి, పద్మ సుదర్శన్, మురళి, బాల్‌రెడ్డి, మధుసూధన్ రెడ్డి పాల్గొన్నారు.

కల్తీ విత్తనాల బారిన పడొద్దు

గుండాల : రైతులు కల్తీ విత్తనాల బారిన పడకుండా సొంతంగా విత్తనాలు తయారు చేసుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ స్వరూపారాణి సూచించారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు విత్తనాలు అందజేశారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు కేఎన్ఎం 1638, ఎంజీజీ 385 రకాలు అందించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, రైతులు శ్రీను, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకన్న, నాగరాజుతో పాటు ఏఈఓలు తదితరులున్నారు.



రైతులకు విత్తనాలు అందజేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

మేలు రకమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

వలిగొండ : మేలు రకమైన విత్తనాలతోనే రైతులు అధిక దిగుబడిని పొందవచ్చని మార్కెట్ కమిటీ చైర్మన్ భీమానాయక్ అన్నారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన విత్తన పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

బీబీనగర్: బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వరి, పెసరు విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణగౌడ్, ప్రొఫెసర్ విజయకుమారి, వ్యవసాయ జిల్లా అధికారి దేవ్‌సింగ్, ఏఓ పద్మ, టెక్నికల్ ఏఓ దీప్తి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: నాణ్యమైన విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఏఓ గోపాల్ అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురంలో రైతులకు విత్తనాల కిట్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రవీంద్ర నాయక్, ఏఓ వర్షిత, ఏఈఓలు పాల్గొన్నారు.

భూ భారతి చట్టంతో రైతులకు మేలు



బీబీనగర్ మండలంలోని మహదేవ్‌పురం గ్రామంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్: కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీబీనగర్ మండలంలోని మహదేవ్‌పురం గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ధరణితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. భూభారతితో రైతుల భూ సమస్యలు చాలా సులువుగా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. అనంతరం రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే సదస్సులు

వలిగొండ : రైతుల భూసమస్యల పరిష్కారానికే గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. మంగళవారం వలిగొండ మండలంలోని వర్కట్‌పల్లి, ఎం తుర్కపల్లిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. మొదటి రోజు రైతుల నుంచి తుర్కపల్లిలో 13, వర్కట్‌పల్లిలో 5 దరఖాస్తులు అందాయని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, డిప్యూటీ తహసీల్దార్ పల్లవి, రెవెన్యూ అధికారులు మనోహర్, కర్ణాకర్ రెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు ప్రారంభం

గుండాల : రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హరికృష్ణ కోరారు. మంగళవారం గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి, వంగాల గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. బ్రాహ్మణపల్లిలో 106 దరఖాస్తులు, వంగాలలో 31 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నీలిమ, ఎంఆర్ఐ అనసూయ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



వలిగొండ : వర్కట్‌పల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భూ సమస్యలు పరిష్కారం

యాదగిరిగుట్ట రూరల్: భూ భారతి, రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని యాదగిరిగుట్ట తహసీల్దార్ గణేష్ నాయక్ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేట గ్రామంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభించారు. కార్యక్రమంలో డీటీ సత్యనారాయణ, ఆర్ఐలు విజయసింహారెడ్డి, శ్రీకాంత్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

మోత్కూరు : రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ జ్యోతి అన్నారు. మంగళవారం మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ భూ సమస్యలపై అందజేసిన దరఖాస్తులను తహసీల్దార్ పి.జ్యోతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, గిర్దావర్లు దాసరి శ్రీనివాస్, సుమన్, మండల గణాంక అధికారి జి.కృష్ణ, మండల సర్వేయర్ ఎండీ ఖాజా, సీనియర్ అసిస్టెంట్ ఇందిరాకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అడ్డగూడూరు: రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శేషగిరిరావు అన్నారు. మంగళవారం అడ్డగూడూరు మండల పరిధిలోని చిన్నపడిశాల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామంలో మొత్తం 57 మంది రైతుల నుంచి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావు, ఆర్ఐ రాజేష్ పాల్గొన్నారు.

సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

మోటకొండూర్: రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నాగదివ్య కోరారు. మంగళవారం చందేపల్లి, దిలావర్‌పూర్ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీటీ జయమ్మ, ఆర్ఐలు రామారావు, ఆసిఫ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటలో రెవెన్యూ సదస్సు

రామన్నపేట: మండలంలోని బోగారం, బాచుప్పల గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, డీటీ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, ఆర్ఐలు శోభ, రాజేశ్వర్, శ్రవంతి, నిర్మల, సువర్ణ, వంశీకృష్ణ, శ్రీధర్, మహమూద్, సాయికిరణ్, కవిత, సోని, రిజ్వాన్‌అలీ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్‌నారాయణపురం మండలంలోని కొత్తగూడెం, గుడిమల్కాపురం గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గుడిమల్కాపుంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డి రైతుల దరఖాస్తులు పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రాజాపేట: మండలంలోని లక్ష్మక్కపల్లి, కాల్వపల్లి గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మక్కపల్లిలో 22, కాల్వపల్లిలో 10 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ అనిత తెలిపారు.

బొమ్మలరామారం: మండలంలోని హాజీపూర్, మునీరాబాద్ గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. పలు సమస్యలపై 14 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

భూదాన్‌పోచంపల్లి: రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోవాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని మెహర్‌నగర్, జగత్‌పల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, ఏఆర్ఐ సత్యనారాయణరెడ్డి, సర్వేయర్ సాయికుమార్, సౌజన్య, రహీంషరీఫ్, రేష్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరాబాయి, ఏఆర్ఐ బాణాల రాంరెడ్డి, మురళీధరణ్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి: మెహర్‌నగర్‌లో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలి



సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అనిల్‌కుమార్

రాజాపేట: మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎస్ఐ అనిల్‌కుమార్ కోరారు. మంగళవారం రాజాపేట మండల కేంద్రంలోని వివేకానంద సెంటర్‌లో పోలీసులు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, దొంగతనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ యాదయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామపంచాయతీల్లో ఎంపిక చేసిన 500 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు దామెర గ్రామ పరిధిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పట్టాలు అందజేయనున్నట్లు ఎంపీడీఓ సందీప్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఇప్పటికే మసీదుగూడెంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 41 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేసినట్లు పేర్కొన్నారు.

దరఖాస్తులను పూర్తిగా పరిశీలించాలి

భువనగిరి: రేషన్‌కార్డుల దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరుతూ బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా సివిల్ సప్లై అధికారికి వినతి పత్రం అందజేశారు. వారిలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ కమిటీ అధ్యక్షుడు బలరాం ఉన్నారు.

వృద్ధుడిని అనాథాశ్రమంలో చేర్పించిన పోలీసులు

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలో అనాథ వృద్ధుడిని పోలీసులు చేరదీసి వృద్ధాశ్రమంలో చేర్పించారు. మంగళవారం భిక్షాటన చేస్తూ తిరుగుతున్న వృద్ధుడిని పోలీసులు స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేయగా పోచంపల్లికి పట్టణానికి చెందిన కన్నె ఆగమయ్య అని చెప్పాడు. అతడికి ఎవరూ లేకపోవడంతో భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్ జిల్లా సంక్షేమ అధికారికి నర్సింహారావుకు ఫోన్‌ద్వారా సమాచారం అందించి వృద్ధాశ్రమంలో చేర్పించాలని కోరారు. స్పందించిన ఆయన పెద్ద కొండూరు అనాథాశ్రమంలో చేర్పించారు.

సందెల సుధాకర్‌కు దళిత రత్న అవార్డు

భువనగిరి: మండలంలోని బొల్లేపల్లి గ్రామానికి చెందిన సందెల సుధాకర్ ప్రజలకు చేస్తున్న సేవలకు గాను ప్రభుత్వం అయనకు దళిత రత్న అవార్డు ప్రకటించింది. మంగళవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర చైర్మన్ రాజు చేతుల మీదగా అవార్డు అందుకున్నారు.

ఉద్యమకారుల కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో మంగళవారం మలిదశ తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జింకల యాదగిరి, గౌరవ అధ్యక్షుడిగా భైరు రామాంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షులుగా చింతల రామకృష్ణ, పానమోని శ్రీశైలం, ప్రధానకార్యదర్శిగా చిలువేరు బాలనర్సింహ, సహాయకార్యదర్శులుగా ముసునూరి యాదగిరి, పెద్దల శేఖర్, కోశాధికారిగా చింతకింది కిరణ్, గౌరవ సలహాదారులతోపాటు, గౌరవ సభ్యులను ఎన్నుకున్నారు.

నకిలీ విత్తనాలను అరికట్టాలి

రాజాపేట: నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి అన్నారు. మంగళవారం రాజాపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద అఖిలభారత రైతు కూలీ సంఘం, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

సీఎం సభను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూర్: తుర్కపల్లిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను జయప్రదం చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. మంగళవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకుడు ఝల్లంల సంజీవరెడ్డి, నెమ్మాణి సుబ్రమణ్యం, చాడ శశిధర్‌రెడ్డి, వంగపల్లి మహేందర్, వంగాల మల్లేష్, గంగరాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ప్రతిభా పురస్కారం

రాజాపేట: మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన విద్యార్థి సాయిమేఘన టెన్త్ ఫలితాల్లో 582 మార్కులు సాధించిన సందర్భంగా ఎస్ఎస్‌సీ ప్రతిభా పురస్కారం లభించింది. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ఆధ్వర్యంలో హైదరాబాద్ బేగంపేటలోని ప్రజాభవన్ పక్కన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంజేపీ సొసైటీ కార్యదర్శి సైదులు విద్యార్థికి పురస్కారం అందజేశారు.



పురస్కారం అందుకుంటున్న సాయిమేఘన

విజిలెన్స్ కమిటీతో విచారణ జరిపించాలి



మాట్లాడుతున్న కల్లూరి మల్లేశం

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ప్రసాద గోదాంలో జరిగిన చింతపండు చోరీ ఘటనపై విజిలెన్స్ కమిటీతో విచారణ జరిపించాలని అఖిల పక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో సీపీఎం, సీపీఐ, సీపీఐఎంఎల్, టీడీపీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాదగిరి క్షేత్రంలో ఇటీవల కాలంలో జరిగిన చింతపండు దొంగతనంపై ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను సస్పెండ్ చేసి, నిజమైన దొంగలను రక్షించారని ఆరోపించారు. ఈ నెల 6న అఖిల పక్షం ఆధ్వర్యంలో ఈఓని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ రేగు బాల్‌నర్సయ్య, సీపీఐఎంఎల్ నాయకులు బేజాడి కుమార్, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సీపీఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు మచ్చ నర్సింహ, నాయకులు చుంచు రాములు, సుబ్బూరు పర్వతాలు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దుర్గామాత ఆలయ ఉత్సవాలు

ఆలేరు: ఆలేరు పట్టణంలోని శ్రీకనకదుర్గా మాత ఆలయ ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉదయం గణపతి పూజతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం పుణ్యాహవచనం, అమ్మవారికి అభిషేకాలు, కలశస్థాపన, అర్చన తీర్థప్రసాద వితరణ నిర్వహించనున్నారు. గురువారం ఉదయం 7గంటలకు నిత్యపూజ, పారాయణాలు, అమ్మవారి హోమం, సాయంత్రం 6గంటలకు శ్రీమల్లికార్జునస్వామి, శ్రీకనకదుర్గా దేవి మల్లీశ్వర స్వామి వారి కల్యాణోత్సవం, నిత్యపూజ జరిపించనున్నారు. శుక్రవారం అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. ఈమేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ కొలుపుల హరినాథ్ తెలిపారు. పార్కింగ్‌కు ఇబ్బందులు లేకుండా ఆలయ సమీపంలో ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

రామన్నపేట: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకుగాను టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారజాతాను మంగళవారం రామన్నపేటలో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సిలువేరు మహేష్, మమత, బొమ్మగాని ముత్యాలు, సుధర్మారెడ్డి, కంచి రవికుమార్, అనిల్‌కుమార్, బండ నర్సిరెడ్డి, దొడ్డ రవి, గోపీక్రిష్ణ, మంకాల కుమారస్వామి, నీలం శేఖర్, మధు బాబు పాల్గొన్నారు.

రాచకొండను అభివృద్ధి చేయాలి

సంస్థాన్ నారాయణపురం: రాచకొండను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని రాచప్ప సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంగళవారం మునుగోడులో వినతిపత్రం అందజేశారు. వారిలో రాచప్ప సంఘం అధ్యక్షుడు బద్దుల కృష్ణకుమార్, కడారి అంజిరెడ్డి, నోముల మాధవరెడ్డి తదితరులున్నారు.